# లెక్కల్లోకి రాని కల్పవృక్షాలు

- ఇసుకమట్ల కరుణ్

ఈమధ్యన మా ఇంట్లో చాలా సందడి సందడిగా ఉంది. ఎందుకంటే ఇంకా మూడురోజుల్లోనే మా కుమారి అక్క పెళ్ళి జరగబోతోంది. నేనూ, మా నాయన కల్చేడులోని మొద్దుసెట్టి అంగట్లో పెళ్ళికి కావలసిన సామాన్లను కట్టించుకుని బండికోసం చూస్తూ నిల్చున్నాం. మా ఊరు చెర్లోపల్లికి బస్సులు వెళ్ళవు. చెర్లోపల్లి నుంచి ఎక్కడికన్నా బయటి ఊర్లకెళ్లాలంటే ముందుగా రెండు మైళ్ళు ఎద్దుల బండ్లు వెళ్ళే దారెమ్మట నడిస్తే తలుపూరు వస్తుంది.

తలుపూరు నుంచి మట్టిరోడ్డు మీద మూడు మైళ్ళు నడిస్తే తార్రోడ్డు వస్తుంది. ఈ రోడెమ్మట బస్సులు, లారీలు వెళుతుంటాయి. ఈ చీర్లోడ్డునే సలింద్రి అని అంటారు. ఇంతకుముందు ఎప్పుడో పుష్కలంగా నీళ్లు దొరికే రోజుల్లో బస్సు దిగి వచ్చేవాళ్ళ కోసం బానల్లో నీళ్లు నింపి ఇక్కడ ఉంచేవారట. అందుకని ఈ చీర్లోడ్డుకి సలింద్ర అని పేరు కూడా వచ్చింది.

నాకు దూరంగా ఒక్కొయ్య ఒంటెద్దు బండి వస్తున్నట్టు కన్పించింది. "నాయనో ఒక్కొయ్య బండి వస్తున్నట్టుంది" అని నేను మా నాయనతో చెప్పినాను. మా నాయన బండిని చూసి అవునన్నట్టు తలూపినాడు. బండి దగ్గరకు రాగానే మా నాయన ఆపమన్నట్టు చేత్తో సైగ చేసినాడు. ఒక్కొయ్య మమ్మల్ని చూస్తూనే బండిని ఆపి గబగబా మా దగ్గరకు వచ్చినాడు.

"ఈ సామానులు బండిలో జాగ్రత్తగా సద్దు" అని మా నాయన ఒక్కొయ్యతో చెప్పినాడు. ఒక్కొయ్య సామాన్లన్నీ బండిలో జాగ్రత్తగా సద్ది బండి ముందు వైపున మా నాయన కూర్చునేదానికి చోటు చూపించినాడు. నేను చిన్నపిల్లాడిని కావడం చేత ఒక్కొయ్య పక్కనే ఇరుక్కుని కూర్చున్నాను. బండిలో ఒక్కొయ్య పక్కనే కూర్చుని ఒక్కొయ్య పగ్గాలతో ఎద్దుని తోలుతూ ఉంటే చూస్తూ ఉండడం నాకు చాలా ఇష్టం. అప్పటికే ఎవరో ఇద్దరు బండికి వెనకాల వైపున కూర్చుని ఉన్నారు.

బండి మెల్లగా కదిలింది. "ఉదయం మీ ఇంటికి మనిషి చేత కబురు పంపినానురా నువ్వు లేవని చెప్పినాడు" అని మా నాయన ఒక్కొయ్యతో అన్నాడు.

అప్పుడు ఒక్కొయ్య "అవునయ్యా. ఎద్దుకి పేనం బాగోకపోతే ఊటుకూరులోని పశూల ఆస్పిటేల్‌కెళ్ళి చూపించుకుని తీసుకొస్తుండానయ్యా" అని అన్నాడు. అప్పుడు మా నాయన "కుమారమ్మ పెళ్ళి అయ్యేదాకా ఈ మూడురోజులు మా ఇంటి దగ్గరే ఉండు" అని అన్నాడు.

"అలాగేనయ్యా" అన్నాడు ఒక్కొయ్య.

ఒక్కొయ్య నెరిసిన జుట్టుతో సన్నగా పొట్టిగా ఎప్పుడూ బన్నీను, పంచె వేసుకుని ఉంటాడు. ఒక్కొయ్య బండిని తోలేటప్పుడు పాటలు పాడుతూ, ఎద్దుని పరిగెత్తిస్తూ చలాకీగా కబుర్లు చెప్తూ ఉండేవాడు. కానీ ఈరోజెందుకనో చాలా దిగాలుగా, ఏదో ఆలోచిస్తూ, విచారంగా ఉన్నాడు. బండి ఊరు దాటినప్పటికీ కూడా చాలా నెమ్మదిగా కదులుతోంది.

అప్పుడు మా నాయన "బండేంట్రా నీరసంగా కదుల్తాంది" అన్నాడు.

దాంతో ఒక్కొయ్య చెరడాకోలుతో ఎద్దుని నెమ్మదిగా రెండు దెబ్బలు కొట్టినాడు. ఎద్దు కొద్ది దూరం పరుగెత్తి మళ్ళీ యధాప్రకారం నెమ్మదిగా నడవడం మొదలెట్టింది. వెనకాల కూర్చున్న వాళ్ళు కోపంగా ఒక్కొయ్య వైపు చూసి వాళ్లల్లో వాళ్ళు ఏదో మాట్లాడుకున్నారు. కాస్సేపటికి ఒక్కొయ్య వెనక్కి మా నాయన వైపునకి తిరిగి "నా కొడుకు సచ్చిపోయాడయ్యా" అన్నాడు.

మా నాయన ఆశ్చర్యంగా ఒక్కొయ్య వైపు చూసి "ఎవడు రంగడా?" అన్నాడు.

"అవునయ్యా, పోయిన మంగళవారం జొరం వచ్చింది. ఊళ్ళో డాకటేరుకి చూపిస్తే ఏవో బిళ్ళలిచ్చినాడు. అవి ఏస్కున్నప్పటికీ తగ్గలేదు. బుధారం రేతిరికి జొరం బాగా ఎక్కువ అవడంతో వాడిని బండిమీద కల్చేడు ఆస్పిటేలికి తీసుకెళ్లాను. డాకటేరు వచ్చి సూది మందిచ్చి సెలయిను పెట్టినాడు. అదేదో ఇషజొరమంట. తెల్లారగట్ల సచ్చిపోయినాడు" అని ఒక్కొయ్య చెప్పినాడు.

వెనకాల కూర్చున్న వాళ్లకి బాగా విసుగొచ్చినట్టుంది. దాంతో వాళ్లల్లో ఒకడు "సొల్లు కబుర్లాపి ముందు బండి తోలవయ్యా బండెక్కినప్పటి నుంచి చూస్తున్నాను. ఎక్కిన పెతోడితో నా కొడుకు సచ్చిపోయుండు, నా కొడుకు సచ్చిపోయుండు అని చెప్పటమే. మనిషన్న తర్వాత జబ్బు రాకుండా ఉంటుందా? జబ్బు వచ్చిన తర్వాత కొంతమంది బతకతారు, కొంతమంది ఛస్తారు. అదీ వాళ్ళ వాళ్ల తల్రాతను బట్టి ఉంటుంది. ఇందాకటినించి బండి నడుపుతున్నా చెరువుగట్టు రాలేదు. త్వరగా తోలు" అంటూ గట్టిగా అరిచేటప్పటికి ఒక్కొయ్య కిక్కురుమనకుండా మళ్లీ యధాప్రకారం ఎద్దును అంటీ అంటనట్టు రెండు దెబ్బలేసినాడు. ఎద్దు కొంచెం దూరం పరుగెత్తి మళ్లీ ఇంతకుముందులాగానే నెమ్మదిగా నడవడం ఆరంభించింది. మా నాయన జేబులోంచి సామాన్ల పట్టీ బయటికి తీసి లెక్క చూస్తూ కూర్చున్నాడు. చెరువు గట్టున బండి ఆగింది. వెనకాల కూర్చున్న ఇద్దరూ దిగి ఒక్కొయ్య చేతిలో డబ్బులు పెడ్తూ "ఇదిగో బండాయన ఈ ఎద్దు ముసల్దయిపోయింది. దీనికి కటికోడికి ఇచ్చి కుర్ర ఎద్దును కొనుక్కో లేకపోతే నీ బండి ఎక్కేవాడు ఉండడు. అప్పుడు నువ్వే బాధపడాల్సి వస్తాది" అని చెప్పి వెళ్లిపోయాడు.

కాస్సేపటికి వాళ్ళల్లో ఒకాయన "తొందరగా పోనీ" అన్నాడు

దాంతో ఒక్కొయ్య ఎద్దును అదిలించాడు. ఎద్దు కాస్సేపు పరుగెత్తి మళ్ళీ మామూలుగా నడవడం ఆరంభించింది.

ఇంకాస్సేపటికి మళ్ళీ వాళ్లల్లో ఒకతను "ఏంటయ్యా ఆ తోలడం, ఇట్టాగయితే రేపటికి కూడా తలుపూరికి వెళ్లలేం. ఎద్దుకి గడ్డేమన్నా వేస్తున్నావా? వెయ్యట్లేదా?" అన్నాడు.

అప్పుడు ఒక్కొయ్య "పశువులకి గడ్డేసే రోజులయ్యా ఇవి. మూడేళ్ల నుంచీ వర్షాల్లేవ్. పదెకరాల రైతులే గడ్డిలేక పశువులను అమ్మేస్కుంటుంటే. నా బోటోడి ఎద్దుకి గడ్డి ఎక్కడినించి వస్తుందయ్యా?

ఓ వాన చినుకన్నా పడితే అంత పచ్చగడ్డి కోసుకొ ద్దామనుకుంటే చినుకు పడదు. నేలంతా బీట బారి పోయింది'' అన్నాడు.

"మరి ఎద్దుకి ఏం పెడుతున్నావు?'' అన్నాడు వాళ్ళల్లో ఒకతను.

"ఏదో మీ బోటి మారాజుల ఇళ్ళకెళ్ళి కడుగు తీస్కొచ్చి తాగిస్తాను'' అన్నాడు ఒక్కొయ్య.

అమ్మ నన్ను పిలిచి ఒక్కొయ్యని అన్నం తినే దానికి పిల్చుకుని రమ్మనింది. అమ్మ పీట వేసి విస్తరేసి అందులో అన్నం వడ్డించబోతుండగా "అన్నం కట్టుకెళ్ళి బండి దగ్గర తింటానమ్మా'' అన్నాడు ఒక్కొయ్య. ఎప్పుడైనా ఒక్కొయ్య మా ఇంటికి వచ్చి నప్పుడు ఇంట్లోనే అన్నం తినేవాడు. ఈసారెందు కనో బండి దగ్గర తింటానంటున్నాడు. మా అమ్మ

వాళ్లకి పిల్లలు లేకపోవడంతో ఒక్కొయ్యని వాళ్లింట్లో ఉంచుకుని ఒక్కొయ్యకి ఏదో పేరు పెట్టి నారంట. ఒక్కొయ్యకి ఒక కాలు కుంటి. కుంటు కుంటూ నడుస్తుండడంతో ఊళ్ళో వాళ్ళు ఒక్కోడు అనే పేరు స్థిరపడిపోయిందంట. ఒక్కొయ్య పెద్దయింతర్వాత చంద్రయ్య ఒక్కొ య్యకి పెళ్ళిచేసి బండినిచ్చి ఎద్దును కొనిపెట్టినా



"సరేగానీ నువ్వు తొందరగా తోలు. అవతలవాకు చాలా అర్జెంట్ పనుంది'' అన్నాడు వాళ్లల్లో ఒకడు.

మళ్ళీ ఒక్కొయ్య ఇందాకటిలాగే ఎద్దును అదిలించడమూ, అది తన అలవాటు చొప్పున కొంచెం దూరం పరిగెత్తి నెమ్మదిగా నడవడం ఆరంభించింది. బండిపోతున్నంత సేపూ వెనకాల కూర్చున్న ఇద్దరూ బండి నెమ్మదిగా పోతుందని విసుక్కుంటూనే ఉన్నారు. ఇంతలో తలుపూరు వచ్చింది. ఆ ఇద్దరూ బండి దిగిన తరువాత వాళ్లల్లో ఒకతను ఒక్కొయ్య చేతిలో డబ్బులు పెడుతూ "ఇదిగో ముసలోడా నీ ఎద్దును తొంద రగా కటికోడికి ఇచ్చేసెయ్. ఇంకా ఉంటే దానిని కొనేవాడే ఉండడు. ఇప్పుడే అమ్మేస్తే నీకు నాలుగు డబ్బులొస్తాయి. ఆలోచించుకో'' అని సలహా ఇచ్చి వెళ్ళిపోయాడు.

ఆ తర్వాత మేం చీకటి పడకముందే చెర్లోపల్లి లోని మా ఇంటికి చేరుకున్నాం. ఒక్కొయ్య బండి లోని సామన్లన్నిటినీ ఇంట్లో పెట్టి బండిని ఇంటికి ఎదురుగా ఉన్న వేపచెట్టు కింద ఆపి ఎద్దును బండి నుంచి విప్పదీసినాడు. అన్నం తినే వేళకు మా

సరేనని విస్తరిని ఒక్కొయ్య తువ్వాల్లో వేసి అన్నం వడ్డిస్తుంటే ఎంత అన్నం వడ్డించినా ఒక్కొయ్య చాలు అని అనడం లేదు.

ఇద్దరి మనుషుల అన్నం వడ్డించిన తరువాత ఒక్కొయ్య "ఇంక చాలమ్మా'' అన్నాడు.

ఒక చిన్నగిన్నెలో పప్పు, చెంబులో మజ్జిగ పోయించుకుని అంత పచ్చడి పెట్టించుకుని బండిదగ్గర కెళ్ళినాడు ఒక్కొయ్య. అప్పుడు నేను మా అమ్మకి ఒక్కొయ్య కొడుకు సచ్చిపోయిన సంగతి చెప్పినాను. మా అమ్మ "అయ్యో పాపం'' అని అరిసెల కోసం బియ్యాన్ని దంచుతున్న మిగతా ఆడవాళ్లతో ఒక్కొయ్య గురించి చెప్తుండగా విన్నాను.

ఒక్కొయ్యది ఈ ఊరు కాదట. ఎప్పుడో చిన్న ప్పుడు లారీలో వచ్చి సలీంద్ర దగ్గర దిగి చీకట్లో వర్షంలో తడుస్తూ నిలుచున్న ఒక్కొయ్యను ఆ దారెమ్మట బండి తోలుకొస్తున్న చంద్రయ్య చూసి జాలిపడి బండెక్కించుకుని వాళ్ళ ఇంటికి తీసు కొచ్చి వాళ్లావిడకి చూపించి విషయం చెప్పినా డంట.

డంట. కొంతకాలానికి చంద్రయ్య, అతని భార్య వెంటవెంటనే చనిపోయినారంట. ఒక్కొయ్య భార్య పిల్లాడిని కని ఆరు సంవత్సరాలప్పుడు ఆమె కూడా సచ్చిపోయిందంట. మళ్లీ పెళ్ళిచేసుకుంటే వచ్చే ఆవిడ కొడుకును సరిగ్గా చూస్తుందో లేదో అనే భయంతో ఒక్కొయ్య మళ్ళీ పెళ్ళి చేసుకునే లేదంట. ఆ కొడుకు కూడా విషజ్వరంతో సచ్చిపో యినాడు. ఈ కథంతా విన్న తరువాత కాస్సేపు ఒక్కొయ్యతో మాట్లాడాలనిపించి చీకట్లో దారి చూసుకుంటూ ఒక్కొయ్య బండి దగ్గరకి బయలు

దేరాను. ఒక్కెయ్య ఎవ్వరితోనో మాట్లాడుతున్నట్టు మాటలు వినపడడంతో నెమ్మదిగా బండి వెనక్కి వెళ్ళి తొంగిచూశాను. అక్కడ ఒక్కెయ్య మా అమ్మ పెట్టిన అన్నాన్ని మజ్జిగను ఓ చిన్న బకెట్లో వేసుకుని ఎద్దుకు దగ్గరగా కూర్చుని ఓ చేత్తో ఎద్దు మెడని నిమురుతూ మరో చేత్తో మజ్జిగలోని అన్నాన్ని ముద్దలు చేసి ఎద్దుకు తినిపిస్తూ ఎద్దుతో మాట్లాడుతున్నాడు.

"బలరాముడూ (ఒక్కెయ్య ఎద్దుకి పెట్టిన పేరు) నీకు తెలుసుకదా. రంగడు మీద నేను చాలా ఆశలు పెట్టుకున్నాను. ఆడేమో సచ్చిపోయినాడు. ఆడేగాని బతికుంటే ముసలోళ్లం అయిపోయిన నిన్ను, నన్ను కూర్చోబెట్టి సాకేటోడు. ఈ కరువుకాలంలో మనకు పని దొరకడమే కష్టంగా ఉంది. ఒకవేళ ఈ ఏడు వర్షం పడి రైతులు పంటలేసి ధాన్యం వచ్చి ఆ ధాన్యం బస్తాల్ని మిల్లులకి చేర్చేపని మనకి వచ్చేటప్పటికి ఇంకొక ఆర్నెళ్ళు పడుతుంది. అంతకాలం మనమెట్టా బతకాలి బలరాముడూ.. పస్తులతో నువ్వెంతకాలం తిరుగుతావు. అందరూ నిన్ను కటికోడికి ఇచ్చెయ్యమంటుండారు. నాకు మాత్రం నువ్వు తప్ప ఎవరుండారు? ఇంతకాలం మమ్మల్ని సాకినావు. ఇప్పుడు నిన్ను కటికోడికిస్తే నేను ఇంకో నాల్రోజులు బతుకుతానేమో? ఆ తర్వాత నా పరిస్థితేమిటి? వద్దు బలరాముడూ... బతికితే ఇద్దరం బతుకుదాం, చావాల్సి వస్తే ఇద్దరం కలిసే సచ్చిపోదాం" ఒక్కెయ్య ఎద్దుతో మాట్లాడుతున్న ఆ దృశ్యం చూసి నేను మెల్లగా అక్కడినించి ఇంటికి వచ్చేసినాను. ఆ తర్వాత మా కుమారక్క పెళ్ళి హడావిడిలో పడి ఈ విషయాన్ని మరిచిపోయాను.

బంగాళాఖాతంలో వాయుగుండం పడిందంట. ఆకాశమంతా మేఘావృతం అయ్యింది. తుఫాను వచ్చినప్పుడు వర్షాలు వస్తుండాయి కదా అని నాట్లు వేశామా ఇక అయిపోయినట్టే. ఎందుకంటే ఆ తర్వాత ఇక వర్షాలు రావు. రుతుపవనాలు ఎటో వెళ్ళిపోతాయి. గత మూడు సంవత్సరాలనుంచీ ఇదే తంతు.

మా కుమారక్క పెళ్ళికి వర్షం వస్తుందేమోనని భయపడినాం. అదృష్టం కొద్దీ పెళ్ళిరోజు వర్షం రాలేదు. పెళ్ళి అయిన మరుసటిరోజు నుంచీ వర్షం విపరీతంగా కురిసింది. వాగులు నిండి పొంగి ప్రవహించాయి.

పెళ్ళి అయిన మరుసటిరోజున మా నాయన ఒక్కెయ్యను పిలిచి లెక్క చూసి డబ్బు లిచ్చినాడు. మా అమ్మ ఫలహారాలను ఓ సంచిలో పెట్టి ఒక్కెయ్యకు ఇచ్చింది. వాటిని తీసుకుని ఒక్కెయ్య వెళ్ళిపోయినాడు.

ఆ తర్వాత రెండురోజులకు వర్షాలు ఆగిపోయినాయి. మరో రెండ్రోజులకు కాబోలోళ్ళ బావిలో ఎవరో సచ్చిపడి ఉండారని ఊరు ఊరంతా వార్త వ్యాపించింది. తలుపూరు నుంచి సలింద్రకు వెళ్ళే దారిలో కాబోలోళ్ళ బావి ఉంది. ఇది దిగుడుబావి. పల్లంలో ఉంటుంది. ఇది బావిలాగా కాకుండా ఓ పెద్దగుంటలాగా ఉంటుంది. వర్షం వచ్చినప్పుడు ఎక్కడెక్కడి నీళ్ళన్నీ వచ్చి దీన్లో చేరుతుంటాయి. ఈ బావిలోని నీళ్ళు ఎవ్వరూ వాడరు. దీనిని ఎవ్వరు, ఎప్పుడు తవ్వించినారో కూడా తెలియదు.

నేను మరికొంతమంది బళ్ళో పిలకాయలం ఆ బావి దగ్గరకెళ్లినాం. ఊళ్ళో జనాలందరూ అక్కడ పోగయి ఉన్నారు. బావిలో మనిషి శవమే కాదు, బండి, ఆ బండికి కట్టిన ఎద్దు సచ్చిపోయి తేలుతుందంట. ఎవరన్నా చీకట్లో బండి తోలుతూ దారి తప్పి బావిలో పడిపోయారేమో అని అక్కడున్నవాళ్ళు అనుకుంటుండారు. పంచాయితీ వాళ్ళు వచ్చి తాళ్ళు కట్టి మనిషి, ఎద్దు శవాలనూ, బండినీ పైకి తీసినారు. ఆ మనిషి శవాన్ని చూస్తూనే అక్కడున్న వాళ్లందరూ బాధగా నిట్టూర్చారు.


ఒక్కెయ్య తన బండితో సహా బావిలో పడి సచ్చిపోయినాడు. అక్కడున్న వాళ్లందరికీ తెలుసు. ఒక్కెయ్య దారితప్పి బావిలో పడలేదని. పాతిక సంవత్సరాలనుంచీ బండిని తోలుతున్న ఒక్కెయ్య ఎంత చీకట్లో అయినా కళ్ళు మూసుకుని అయినా దారితప్పకుండా బండిని తోలగలడు. అంతేకాదు ఎన్నో సార్లు బండిలో ధాన్యం ఆడించిన బస్తాలను వేసుకుని ఒక్కెయ్య బండి కాడి మీద పండుకుని నిద్రపోతుంటే ఎద్దే బండిని ఊళ్లోకి తీసుకొచ్చేది. బావిలోకి ఎద్దును తోలుతూ ఉంటే ఒక్కెయ్యను అర్థం చేసుకున్నట్టు ఆ ఎద్దు కూడా మొరాయించకుండా గమ్మున బావిలోకి నడిచి వెళ్లింది.

"బతికితే ఇద్దరం బతుకుదాం. చావాల్సి వస్తే ఇద్దరం కలిసే సచ్చిపోదాం" అని ఒక్కెయ్య ఎద్దుతో అన్న మాటలు నాకు గుర్తుకొచ్చినవి.

బండిచెక్కలను కట్టెలతో కలిపి ఒక్కెయ్యను, ఎద్దును బావి పక్కనే దహనం చేసినారు. ఒక్కెయ్య చావు వార్త ఆత్మహత్యగా ఏ పేపర్‌లోనూ రాలేదు. ఒక్కెయ్యకు ఒక్క కుంటకూడా వ్యవసాయభూమి లేదు. ఎవ్వరి దగ్గరా ఒక్క రూపాయి కూడా అప్పు తీసుకోనలేదు. అసలు ఒక్కెయ్య ముఖానికి రూపాయి అప్పిచ్చేదెవరు?. అందుకని ఒక్కెయ్య ఆత్మహత్య రైతుల ఆత్మహత్య కిందకి రాలేదు. కానీ ఒక్కెయ్య కూడా కరువు బాధితుడే, ఎవరేమన్నా ఒక్కెయ్య చావు కరువు చావే.

★

### ఫ్లష్ పాయింట్లు



'వర్షం' చిత్రంలో పాటతో తెలుగు ప్రేక్షకుల గుండెల్ని హత్తుకున్న త్రిష ఇప్పుడు ఆ పాట చరణంతో ఎం.ఎస్.రాజు నిర్మిస్తున్న కొత్తచిత్రంలో నటిస్తోంది. 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా?' అంటూ సుమంత్ ఆర్ట్ ప్రొడక్షన్స్ పతాకం నుంచి తెరకెక్కనున్న ఈ చిత్రంలో సిద్దార్థ హీరోగా నటిస్తున్నాడు. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు. త్రిష అందచందాలు, సంగీతం ఈ చిత్రానికి ఫ్లష్ పాయింట్లు అంటున్నారంతా.

